DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 11-04-2026

## AK తండాలో అమానుషం: సామూహిక
# అత్యాచారం హత్య కలకలం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే
- 24 గంటల్లో నిందితుల అరెస్ట్‌కు ఆదేశాలు



02





# గొంతెండుతోంది



సీతక్క ఇలాఖాలో గిరిజనులకు తాగునీటి కష్టాలు
బిందెడు నీటి కోసం కిలోమీటర్ల కాలినడక
మే నెల రాకముందే ముంచుకొస్తున్న ముప్పు
మూడు రోజులకే నీరు ఆపేసిన వాటర్ ట్యాంక్ లు
ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
తక్షణ చర్యలు తీసుకోకుంటే ఆందోళనకు సిద్ధం
అంటున్న శాంతినగర్ ప్రజలు



08

వేసవి కాలం అంటే చాలు ఒక వైపు ఎండ తీవ్రత మరో వైపు దాహం ఆహారం లేకపోయిన కొంతమేర భరించవచ్చు కానీ తాగునీరు లేకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి సంభవిస్తోంది అలాంటిది శాంతినగర్ గ్రామంలో తాగునీటి ఎద్దడి రోజు రోజుకి పెరుగుతోంది వాటర్ టాంకర్ల ద్వారా వచ్చే నీటిని సైతం మూడు రోజుల నుండి నిలిపివేయడంతో బిందెడు నీటికోసం కిలోమీటర్ల మేర కాలినడక నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది గిరిజన మంత్రిగా ఉన్న సీతక్క నియోజకవర్గంలో గిరిజనులు తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు




## గనులలో విద్యుత్ భద్రతపై
# అవగాహన సదస్సు

- విద్యుత్ ప్రమాదాల నివారణకు సూచనలు
- హెచ్.టి సబ్-స్టేషన్ల నిర్వహణలో జాగ్రత్తలు
- ఆధునిక సాంకేతికతతో భద్రత పెంపు
- అప్రమత్తతే ప్రమాద రహిత గనులకు మార్గం
- సదస్సులో పాల్గొన్న ఇంజనీర్లు, సేఫ్టీ సిబ్బంది

06

## కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల
# సమ్మెకు బీజేపీ మద్దతు

- రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి సంఘీభావం
- నిబంధనల అమలులో నిర్లక్ష్యం ఎందుకు
- ఒకే సంస్థలో రెండు చట్టాలా ఆర్టిజన్ల పట్ల వివక్షను సహించం




04



## యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం

03

# జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పర్యటన – భారీ ఏర్పాట్లు

- పార్టీ శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చేయాలి :
- యూత్ కాంగ్రెస్ నాయకుడు చింత క్రాంతి పిలుపు



**గోవిందరావుపేట, ఏప్రిల్ 10( డి డి 9 వార్త)**

జిల్లాలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పర్యటనను విజయవంతం చేయాలని గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజ సూర్య సూచనలతో ఈ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తేదీ 11(నేడు)మహేష్ కుమార్ గౌడ్ ములుగు జిల్లాకు విచ్చేసి, ఉదయం 10:00 గంటలకు గట్టమ్మ తల్లి ఆలయంలో దర్శనం చేసుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి, డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండల నాయకులు, సీతక్క అభిమానులు, ప్రింట్ మరియు సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింత క్రాంతి కోరారు.





# AK తండాలో అమానుషం: సామూహిక అత్యాచారం-హత్య కలకలం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే – 24 గంటల్లో నిందితుల అరెస్ట్‌కు ఆదేశాలు

**పాలకుర్తి ఏప్రిల్ 10(డిడి 9 వార్త)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం AK తండాలో చోటు చేసుకున్న దారుణ ఘటన ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసింది. గుగులోతు పూల్య, రజితల కుమార్తె మహేశ్వరి నిన్న రాత్రి సామూహిక అత్యాచారానికి గురై అనంతరం హత్య చేయబడిన ఘటన స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఆవేదన కలిగించింది ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే అత్యవసరంగా స్పందించి ఈరోజు ఉదయం ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు మహేశ్వరి మృతదేహం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ఘటనపై పూర్తి వివరాలు అధికారుల నుంచి తెలుసుకున్నారు అనంతరం బాధితురాలి తల్లిదండ్రులు గుగులోతు పూల్య రజితలను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు మీకు న్యాయం జరిగే వరకు నేను మీ వెంటే ఉంటాను ఈ ఘటనలో నిందితులెవ్వరైనా సరే కఠినంగా శిక్షించబడేలా చూస్తాను అని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరగా ఎమ్మెల్యే అక్కడికక్కడే స్పందించి వరంగల్ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు ఘటన తీవ్రతను వివరించి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులందరినీ అరెస్ట్ చేయాలని ఆదేశించారు ఈ కేసులో ఎటువంటి ఆలస్యం సహించబోము నిందితులు ఎంతటి వారైనా ఎంత ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమే ఏ పార్టీకి చెందిన వారైనా వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి అని స్పష్టంగా పేర్కొన్నారు అలాగే ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు మహిళల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ప్రతి కేసును అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులందరినీ చట్టపరంగా శిక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు 24 గంటల్లోగా నిందితులందరినీ పట్టుకుని చట్టానికి లోను చేయాలి ఇలాంటి అమానుష ఘటనలు గుర్తుకు వస్తేనే ఒళ్ళు గగుర్పొడిచేలా ఉండాలి పోలీస్ చర్యలు కూడా అదే విధంగా కఠినంగా ఉండాలి అని ఎమ్మెల్యే గట్టిగా హెచ్చరించారు మహిళల రక్షణకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ ఘటనను కూడా అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటామని తెలిపారు ఈ ఘటనను హోంమంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి వెంటనే తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యేగా తన పూర్తి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు మహేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగే వరకు నేను వెన్నంటి ఉంటాను. నిందితులు తప్పించుకునే అవకాశం ఉండదు. వారికి కఠిన శిక్ష పడేలా చూస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ ఘటనపై స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే జోక్యంతో ఈ కేసులో వేగంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు



# ఎంపీ కడియం కావ్య బర్త్‌డేకు ప్రముఖుల అభినందనలు

**జనగామ ఏప్రిల్ 10(డిడి 9 వార్త ) బ్యూరో**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య జన్మదిన వేడుకలు హనుమకొండలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల పట్ల అంకితభావంతో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

డా. కడియం కావ్య నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పలువురు పేర్కొన్నారు.





# స్త్రీ శిశు సంక్షేమ పథకాల అమలులో అంగన్వాడీ సిబ్బంది ముఖ్యపాత్ర పోషిస్తున్నారు

- అంగనవాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి సీతక్క ..

**అశ్వరావుపేట:ఏప్రిల్10 (డిడి9 వార్త)**



కొత్తగూడెం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క (అనసూయ) గారి సమక్షంలో, జిల్లాకలెక్టర్ అంకిత్ అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా గారు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది గ్రామాల్లో చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని అన్నారు ప్రభుత్వం అందజేస్తున్న ఈ స్మార్ట్ ఫోన్ల ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యకు సంబంధించిన వివరాలు సులభంగా నమోదు చేసి, ప్రభుత్వానికి వెంటనే చేరవేయవచ్చని తెలిపారు దీంతో సేవలు మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని పేర్కొన్నారు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మహిళా శిశు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పలు పథకాలను అమలు చేస్తోందని అంగన్వాడీ సిబ్బంది ఆ పథకాల అమలులో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు అందించిన స్మార్ట్ ఫోన్లను సద్వినియోగం చేసుకొని సేవలను ఇంకా సమర్థంగా అందించాలని సూచించారు..

# లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాల అంకరణకు విరాళం







- **పరిరక్షణ కమిటీ యాదగిరి, సర్వర్ ల దాతృత్వానికి ధన్యవాదములు**

**డీ డీ 9 వార్త, ములుగు :** ములుగు వెంకటాపూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవి పేట పాఠశాల అభివృద్ధికి గత రెండు సంవత్సరంముల క్రితం పాఠశాల పరిరక్షణ అభివృద్ధి కమిటీ కారుపోతుల యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల నమోదు శాతం పెంచే విషయంలో కృషిచేయడం , విద్యార్థుల అవసరాలను దృష్టి యందుంచుకొని తగు మార్గాలు ఆలోచించడమే ఫణంగా పెట్టుకొని బడి మనది బాధ్యత అందరిది అనే నినాదంతో పనిచేస్తున్నది. ఈ కమిటీ..ఇందులో బాగంగా కమిటీ అధ్యక్షులు కారుపోతుల యాదగిరి పాఠశాల గ్రంథాలయానికి శాశ్వతంగా వచ్చేలా ఒక దినపత్రికను అందజేస్తున్నారు. అలాగే రంగులు వేయకుండా ఉన్న భోజనశాలకు రంగులు వేయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ గారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కోరగానే తక్షణమే స్పందించారు.యాదగిరి ఎనిమిదివేల రూపాయలు, సర్వర్ అహ్మద్ టీచర్ రెండువేల రూపాయలు ప్రకటించి కలర్స్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పక్షాన ఇరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాం.

# పోలీస్ శాఖ పై విశ్వాసం పెంచాలి

- **ఎస్పీ సంకీర్త్**





**భూపాలపల్లి ఏప్రిల్ 10 ( డిడి 9 వార్త )**

పారదర్శకంగా సేవలను అందిస్తూ, ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల విశ్వాసం పెరిగేలా విధులు నిర్వహించాలని ఎస్పీ సంకీర్త్ అన్నారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం నాడు ఆయన టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశంగా తెలిపారు.

ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన వెంట డిఎస్పీ సంపత్ రావు, ఎస్సై అఖిల సిబ్బంది ఉన్నారు.

# యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం

- **కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి ఏప్రిల్ 10 ( డిడి 9 వార్త )**

యోగా సాధన ద్వారా శారీరకంగా మానసికంగా ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య వారోత్సవం, హోమియోపతి డేని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా సెషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధాన పితామహుడు క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యూయెల్ హానెమాన్ 271వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడి జయించడానికి యోగా అద్భుతమైన సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పక సాధన చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆయుష్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడాని ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఒత్తిడి లేని జీవనం సాగించేందుకు యోగా చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను వివరించారు. యోగ సెషన్ అనంతరం ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆయుష్‌వైద్యులు తనూజా రాణి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమ్మరయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, ఆయుష్ జిల్లా వైద్య బృందం, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గుండేటి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 11:**

కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా నాయకులు గుండేటి శంకర్ తండ్రి మరణించడం పట్ల ఎమ్మెల్యే రాజు ఠాకూర్ మక్కన్ సింగ్ తన ఇంటికి వచ్చి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతిపల్లె ఎల్లయ్య, 8 కాలనీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మరియు కార్పొరేటర్ దూళికట్ట సతీష్, బొమ్మక రాజేష్, సింహాచలం, అనుమ సత్యనారాయణ, ఆడెపు రవి, కనుకుట్ల అశోక్,గుండేటి శంకర్ తండ్రి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ చనిపోవడం చాలా బాధాకరమని ఇలాంటి వ్యక్తి చనిపోవడం కుటుంబానికి తీరని లోటు అని గుండేటి శంకర్ కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరడం జరిగింది.



# బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కవితకు సన్మానం

**జనగామ ఏప్రిల్ 10(dd 9 వార్త ) బ్యూరో**

మండలంలోని కుసుంబాయి తండా గ్రామపంచాయతీలో ఇన్‌చార్జి కార్యదర్శిగా సేవలందించిన కవిత బదిలీపై వెళ్లనున్న సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమని, అయితే ప్రజల విశ్వాసాన్ని పొందడం ముఖ్యమని పేర్కొన్నారు. కవిత గ్రామాభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయమని అన్నారు.

కవిత మాట్లాడుతూ, తన విధుల్లో సహకరించిన సర్పంచ్, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను పనిచేసిన కాలంలో అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి సంపత్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# రజకుల హక్కుల కోసం చైతన్య యాత్ర కొనసాగింపు

**జనగామ ఏప్రిల్ 10(డిడి 9వార్త ) బ్యూరో**

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో చంద్రస్పల్లి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక పాల్గొని గ్రామ స్థాయిలో చైతన్యం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేతూరి శివన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రజకుల సంక్షేమ హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో గ్రామ నూతన కమిటీని నియమించి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## మంచి నీటి సమస్య తలెత్త కూడదు

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ఏప్రిల్ 10 ( డిడి 9 వార్త )**

వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా తాగునీటి పరిస్థితులను పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా వేసవిలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. పైపు లైన్ వాల్స్ తొలగించడం వల్ల క్రింది ఇండ్లుకు నీటి సరఫరా తగ్గిపోతుందని, అలాంటి వాటిని గుర్తించి తక్షణం పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అలాగే రహదారుల విస్తరణ, అభివృద్ధి పనుల సమయంలో మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలకు నిరంతరంగా సురక్షిత తాగునీరు అందించడంలో అన్ని శాఖలు సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు గుర్తింపు డా.ముత్తినేని గౌరీ ప్రసాద్ కు రాష్ట్ర స్థాయి అవార్డు..


- అభినందించి, శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే పాయం.

**మణుగూరు.ఏప్రిల్ 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ గారి విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయం. మణుగూరు ప్రాంత ప్రజలకు సమయానికి వైద్యసేవలు అందేలా ఆయన చేపట్టిన చర్యలు విశేష ఫలితాలను ఇచ్చాయి. ముఖ్యంగా అత్యవసర సేవలు, మాతాశిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆసుపత్రి సదుపాయాల మెరుగుదలలో కీలక పాత్ర పోషించారు. వైద్య సిబ్బందితో సమన్వయం చేస్తూ సేవల ప్రమాణాలను పెంచడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ గారు మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయనను అభినందిస్తూ.. భవిష్యత్తులో మరెన్నో సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సహచరులు మరియు ప్రజలు కూడా డాక్టర్ గౌరీ ప్రసాద్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.







## కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

- రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి సంఘీభావం
- నిబంధనల అమలులో నిర్లక్ష్యం ఎందుకు
- ఒకే సంస్థలో రెండు చట్టాలా
- ఆర్టిజన్ల పట్ల వివక్షను సహించం

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 10 (డిడి9 వార్త):**

మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి సమ్మెకు సంఘీభావం తెలిపారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...**

తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న సుమారు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ ఎస్ఈబి నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వారిని రెండో స్థాయి కార్మికులుగా చూడడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. గతంలో 1998-2014 మధ్య విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడు కార్మికుల పట్ల నిర్లక్ష్యం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 12(3) ఒప్పందం ప్రకారం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

రామగుండం గడ్డపై కార్మికులకు బీజేపీ అండగా ఉంటుందని,

అసెంబ్లీ నుంచి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు.

ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు చెల్లవని,

కార్మికుల డిమాండ్లు నెరవేరే వరకు ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో

గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి, బండారి శ్యామ్ పటేల్, చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి, అల్చేరి గౌరీ శంకర్, శ్రీనివాస్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ఏప్రిల్ 10 ( డిడి 9 వార్త )**

కాటారం డివిజన్ లో ఉన్నటువంటి అటవీ,రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

శుక్రవారం నాడు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం డివిజన్ రెవెన్యూ, అటవీ, బల్క్ భూ సమస్యలపై రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో కలిసి మండల వారిగా రెవెన్యూ, అటవీ భూ సమస్యలు, బుల్క్ భూ సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అటవీ ,రెవెన్యూ భూముల సరిహద్దుల నిర్ధారణలో స్పష్టత తీసుకురావడానికి సంయుక్త సర్వే కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు



కలగకుండా వేగంగా సమస్యలను పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయం పెంచాలని ఆదేశించారు. భూ సంబంధిత పెండింగ్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసును పారదర్శకంగా పరిశీలించి త్వరితగతినపరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎఫ్ డి ఓ సందీప్ రెడ్డి , డివిజన్ లోని తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- రూ.5.20 లక్షల బంగారు ఆభరణాలు,మొబైల్ ఫోన్లు స్వాధీనం
- కోర్టులో హాజరు పరచి రిమాండ్ తరలించిన పోలీసులు




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 10 డిడి 9 వార్త**

మెయిలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. నిత్యం దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ.5.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు,మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో షేక్ షబ్బీర్ (24) అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ నెల 5వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి 1 గంట మధ్యలో మైలార్దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన సిరంగి బుచ్చయ్య(49)ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు,నగదు దోచుకెళ్లాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైం నంబర్ 322/2026 కింద బిఎస్ఎన్ సెక్షన్ 331(4),305 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ సేకరించిన పోలీసులు 10వ తేదీన నిందితుడిని పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన షేక్ షబ్బీర్ గుంటూరు జిల్లా చుట్టుకుంట కాలనీకి చెందినవాడు.ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ఫుట్‌పాత్‌లు,లాడ్జలలో తిరుగుతూ జీవనం సాగిస్తున్నాడు.

నిందితుడి వద్ద నుంచి 3.7 గ్రాములు,9.8 గ్రాముల బంగారు ఉంగరాలు,4.8 గ్రాముల వంకు,18 గ్రాముల పుస్తెలతాడు,ఓప్పో,ఐఫోన్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ.5,20,000గా పోలీసులు తెలిపారు.పోలీసుల విచారణలో నిందితుడు రాత్రి వేళల్లో ఇంటి తలపులు తెరిచి ఉన్న వాటినే లక్ష్యంగా చేసుకుని లోపలికి ప్రవేశించి చోరీలు చేయడం అలవాటు చేసుకున్నాడని వెల్లడైంది. దొంగిలించిన బంగారం, మొబైల్స్‌ను తక్కువ ధరలకు అమ్మి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడని తెలిపారు. ఇతనిపై గుంటూరు జిల్లాలోని నాగారంపాలెం, లాలాపేట పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే పలు చోరీ కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. చంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ సుధాకర్ పర్యవేక్షణలో,మైలార్దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డీఐ మక్బూద్ అలీ,డీఎస్ఐ ఎస్.వి.రమణ,క్రైమ్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ ఎస్.శ్రీనివాస్ ఐపీఎస్ తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటుకూరి శ్రీనును పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **జాగ్రత్తలు తీసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.**




**మణుగూరు.ఏప్రిల్ 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం, పి వి కాలనీ లో ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయ పడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటుకూరి శ్రీను పరిస్థితిని తెలుసుకొని, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కుటుంబ సభ్యులకు సూచనలు ఇచ్చారు. త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సీనియర్ నాయకులు దొబ్బల వెం కటప్పయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు సామా శ్రీ నివాసరెడ్డి, ఎస్ గణేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వం!

- **మాట నిలబెట్టుకున్న నేత – రెండు రోజుల్లోనే రేషన్ కార్డు, బియ్యం పంపిణీ**



**కొత్తూర్, ఏప్రిల్ 10 ( డిడి 9 వార్తా ప్ర-తినిధి ):**

"ఎల్లుండి వస్తా... రేషన్ బియ్యం ఇస్తా" అని ఇచ్చిన మాటను కేవలం మాటగానే కాకుండా కార్యరూపంలో చూపించి ప్రజల్లో విశ్వాసం నింపారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ని తిమ్మాపూర్ గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ను, గ్రామానికి చెందిన నిరుపేద మహిళ వరలక్ష్మి రేషన్ కార్డు కోసం వేడుకుంది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అధికారులను అప్రమత్తం చేసి ఒక్కరోజులోనే రేషన్ కార్డు మంజూరు చేయించారు.

ఇచ్చిన హామీ ప్రకారం శుక్ర వారం స్వయంగా రేషన్ కార్డు అందజేసి, సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేశారు. దీంతో తనకు న్యాయం చేసిన ఎమ్మెల్యేకు వరలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం, మున్సిపల్ కమి షనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ ము న్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన దత్తత సంతోషకరం – అక్రమ దత్తతపై కఠిన చర్యలు తప్పవు

- **మంగపేటలో అవగాహన సదస్సు – పరిరక్షణ అధికారి హరికృష్ణ హెచ్చరిక**




**మంగపేట,ఏప్రిల్ 10డీడీ 9 వార్త**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల) ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా మంగపేట మండల కేంద్రంలోని మండల సమాఖ్య సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పరిధిలోని గ్రామ సంఘాల సహాయకులు (వీవోఏలు), మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం సహాయ ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ రెడ్డి అధ్య క్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ మాట్లాడు తూ, చట్టబద్ధమైన దత్తత ఎంతో సంతోషకరమని, అక్రమ దత్తత ఎప్ప టికైనా ఆందోళనకరమని పేర్కొన్నా రు. అక్రమంగా దత్తత తీసుకుంటే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అక్రమంగా లేదా దొంగచాటుగా శిశువులను దత్తత తీసుకోవడం, అమ్మకం లేదా కొనుగోలు చేయడం వల్ల దత్తత తీసుకున్న తల్లిదండ్రుల కు ఎలాంటి చట్టపరమైన హక్కులు ఉండవని తెలిపారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారు చట్టప్ర కారం శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. శిశువులను అమ్మడం లేదా కొనుగోలు చేయడం చేసినట్లయితే 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష వరకు జరిమానా, అలాగే అనధికారికంగా పిల్లలను పెంచుకో వడం కూడా అక్రమ దత్తత కింద పరిగణించి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా విధిస్తారని వివరించారు.

సమాజంలో అక్రమ దత్తతలను అరికట్టేందుకు గ్రామ సంఘాల సహా యకులు, మండల సమాఖ్య సభ్యులు తమ పరిధిలో అధిక సంతానం కలిగిన గర్భిణీలు, సంతానం లేని దంపతుల వివరాలను గుర్తించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులకు అందిస్తే, వారికి కౌన్సిలింగ్ ద్వారా సమస్యలను పరి ష్కరించవచ్చని సూచించారు. అదే సమయంలో, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పార దర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మిషన్ వాత్సల్య పోర్టల్ ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. దత్తతకు అవసర మైన పత్రాలు, విధానాలపై కూడా సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా బాలల సహాయవాణి కేసు నిర్వాహకురాలు వి. నాగమణి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సం వత్సరాలు నిండకపోతే వివాహం జరిపితే 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా విధిస్తారని తెలిపారు. బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం 18 సంవత్స రాల లోపు పిల్లలతో పని చేయిస్తే 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.50 వేల జరిమానా విధిస్తారని వివరించారు.

అక్రమ దత్తత, శిశువుల అక్రమ అమ్మకం లేదా కొనుగోలు వంటి విషయాలపై సమాచారం ఉంటే బాలల సహాయవాణి ఉచిత నంబర్ 1098కు కాల్ చేసి తెలియజేయ వచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు.

అనంతరం మహిళా సాధికారత మరియు అభివృద్ధి విభాగ సిబ్బంది ఎన్. స్వప్న మహిళల హక్కుల పరిరక్షణ చట్టాలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, మహిళల ఆర్థిక అక్షరాస్యత, బాలిక సాధికారిత పథకాలపై అవగాహన కల్పించారు.

చివరిగా గ్రామీణ పేదరిక నిర్మూ లన కార్యక్రమం ఇంచార్జ్ సత్యనారా యణ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, బాలల హక్కులపై ఇలాంటి అవగా హన కార్యక్రమాలు మరింతగా ని ర్వహించాలని, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సంఘాల సహా యకులు చైతన్యవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, గ్రామ సంఘాల సహాయకులు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమ సిబ్బంది పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన : ఎమ్మెల్యే

- **అక్షర వెలుగులకు ఆయువు పోద్దాం..**
- **లింగారెడ్డి గూడెం గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ 10 ఏప్రిల్ డిడి 9 వార్తా ప్రతినిధి**

కళాశాలల స్థాపన, పాఠశా లల అభివృద్ధి ద్వారా అక్షర వె లుగులకు ఆయువు పోసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చా రు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో పాలిటెక్నిక్ కళాశాల స్థలాన్ని గురువారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరైన నేపథ్యంలో వెంటనే పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం కూడా త్వరలోనే పూర్తవుతుం దని, దీని ద్వారా విద్యా వ్యవస్థ మరింత ముందడుగు వేస్తుంద ని అన్నారు. కొందరు మండల కేంద్రంలోని ఏకీకృత పాఠశాల పైన కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపస ర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామ పెద్దలు తందూరి అంజయ్య గౌడ్, చిలకమర్రి నరసింహులు, శీను నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు..



# సూర్యదేవర రాజ్యలక్ష్మి కి ఘన నివాళి అర్పించిన వాసి రెడ్డి రామనాథం

**బోనకల్,ఏప్రిల్ 10,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని నారా యణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు సూ ర్యదేవర పుల్లారావు సతీమణి సూర్యదేవర రాజ్యలక్ష్మి (70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.రాజ్యలక్ష్మి మృ తదేహాన్ని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం స్థానిక తెదేపా నాయకులతో కలిసి సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజే శారు.నివాళులర్పించిన వారిలో తెదేపా జిల్లా నాయకులు సాధినేని హనుమంతరావు, నందమూరి సత్యనారాయణ మండల నాయకులు కరివేద కనకారావు, సూర్యదేవర రమే ష్,చావా హనుమంతరావు రావూరి మంగయ్య యనమద్ది ఆదయ్య, గ్రామ నాయకులు కుంటముక్కల నాగేశ్వరరావు నంబూరి సతీష్ ముప్పవరపు ధర్మరాజు గింజుపల్లి గోపి,కట్టా సంజీవరావు,కంచేటి వెంకటే శ్వర్లు తదితరులు ఉన్నారు.

## రాయపర్తిలో అమానుషం: గిరిజన యువతిపై గ్యాంగ్ రేప్ – నిందితులకు ఉరిశిక్ష డిమాండ్

- అత్యాచారం చేసిన యువకులను కఠినంగా శిక్షించాలి- రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్



**పాలకుర్తి ఏప్రిల్ 10 (డిడి 9 వార్త)**
రాయపర్తి మండలం ఏకే తండాలో గిరిజన యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ప్రేమ పేరుతో మోసం చేసి గంజాయి మత్తులో యువకులు ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం

ఈ ఘటనపై స్థానికులు, గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, అవసరమైతే ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

బాధిత యువతికి తీవ్ర గాయాలు కావడంతో పాటు రక్తస్రావం జరిగినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశంగా సమీపంలోని మొక్కజొన్న చేను గుర్తించినట్లు సమాచారం గిరిజన మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గంజాయి సరఫరాను అరికట్టడంలో అధికారుల వైఫల్యమే ఈ ఘటనకు కారణమని ఆరోపిస్తున్నారు బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. న్యాయం జరగకపోతే గిరిజన సంఘాలతో కలిసి రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు





## గిరిజన యువతి హత్యలో న్యాయం ఎక్కడ?

# పాలకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

- బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు – బీఆర్ఎస్

**పాలకుర్తి ఏప్రిల్ 10(డిడి 9 వార్త)**
రాయపర్తి మండలంలో జరిగిన ఘటనలపై బీఆర్ఎస్ మండల పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది మున్సిపాలిటీ ఎన్నికలలో అక్రమంగా పదవి దక్కించుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కలిసి వెయ్యికి పైగా పోలీసులను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అధికారాన్ని దక్కించుకున్నారని ఆరోపించారు ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అధికార దుర్వినియోగం చేస్తుంటే మరోవైపు అమాయక గిరిజన యువతి గుగులోత్ మహేశ్వరీపై జరిగిన దారుణ హత్యాచారంలో నిందితులను కఠినంగా శిక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు ఇంత పాశవికంగా హత్య జరిగి బాధితురాలి శరీరం మొత్తం గాయాలతో నిండిపోయినా నిందితులను ప్రజల ముందుకు తీసుకువచ్చి శిక్షించడంలో పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు గత ప్రభుత్వంలో మహిళలపై దాడులు జరిగినప్పుడు నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేస్తూ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం కంటితుడుపు చర్యలతో సరిపెడుతోందని అన్నారు ఈ ప్రభుత్వం లో మహిళలకు రక్షణ లేదని, ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయని తీవ్రంగా ఖండించారు బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు దోషులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు



## ఐటిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

- టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి.

**మణుగూరు.ఏప్రిల్ 10 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక

ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ఐటీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐ టి సి కాంట్రాక్ట్ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఐటీసీ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐ టి సి, పి ఎస్ పి డి పేరుతో పంచ్ కార్డు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులు మరియు ప్లాంటేషన్ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న వేతనాలకు అదనంగా 500 రూపాయలు ఇస్తూ ఈ వేతన ఒప్పందంలో పెంచిన మొత్తం బేసిక్ లో కలపాలని, కాంట్రాక్ట్ కార్మికులకు మొత్తం వేతనంపై ఎటువంటి సీలింగ్ లేకుండా 20% బోనస్ ఇవ్వాలని,c4L మరియు B1L గ్రేడ్ లను వెంటనే తీసివేయాలని, వి ఆర్ ఎస్ స్కీం వెంటనే అమలు చేయాలని, ఫైనల్ సెటిల్మెంట్ మరల పునరుద్ధరించాలని, కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ నియామకంలో సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 26 డ్యూటీలు ఇస్తూ వీక్లీ ఆఫ్ లు కూడా వేతనం చెల్లించాలని, ప్లాంటేషన్ కార్మికులకు రవాణా సౌకర్యం మరియు డిస్పెన్సరీ మరియు అంబులెన్స్ సౌకర్యాలు కల్పిస్తూ, క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, కాలనీ మెయింటెనెన్స్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పంచ్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డి.సాయి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# గనులలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు

- డీడీఎంఎస్ చౌదరి
- గనుల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు
- విద్యుత్ ప్రమాదాల నివారణకు సూచనలు
- హెచ్.టి సబ్-స్టేషన్ల నిర్వహణలో జాగ్రత్తలు
- ఆధునిక సాంకేతికతతో భద్రత పెంపు
- అప్రమత్తతే ప్రమాద రహిత గనులకు మార్గం
- సదస్సులో పాల్గొన్న ఇంజనీర్లు, సేఫ్టీ సిబ్బంది



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 10 (డిడి9 వార్త):**
సింగరేణి రామగుండం ఏరియా 1 పరిధిలోని టి.టి.సి (టిటిసి) లో శుక్రవారం గనులలో విద్యుత్ భద్రత మరియు హెచ్.టి (హెచ్ టి) సబ్‌స్టేషన్ల నిర్వహణపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. జి.ఎం ఆర్జీ1 లలిత్ కుమార్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ డీడీఎంఎస్ కమలేష్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

**భద్రతా ప్రమాణాలపై దృష్టి**
గనుల్లో పనిచేసేటప్పుడు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు పాటించాల్సిన కీలక భద్రతా చర్యలను ఆయన వివరించారు. అత్యున్నత భద్రతాప్రమాణాలుపాటించడంప్రతి ఉద్యోగిబాధ్యతఅనిస్పష్టంచేశారు.

**సాంకేతిక పరిజ్ఞానం వినియోగం**
హై టెన్షన్ (హెచ్ టి) సబ్‌స్టేషన్ల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ప్రమాదాలను ఎలా తగ్గించవచ్చో వివరించారు.

**అప్రమత్తతే రక్షణ**
క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటేనే ప్రమాద రహిత సింగరేణిని సాధించవచ్చని కమలేష్ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, టిటిసి మేనేజర్ అశోక్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, డీజీఎంలు, వివిధ గనుల గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మరియు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలపాడు ఊర చెరువు అభివృద్ధికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు

- నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రికి భట్టికి ధన్యవాదాలు నాయకులు

**బోనకల్,ఏప్రిల్ 10,(డీడీ9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక సహకారంతో ఎన్నో ఏండ్లుగా ఆళ్లపాడు ఊర చెరువు ఊరికి దగ్గరలో ఉండడం ప్రమాదవశాస్తూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు చెరువు అభివృద్ధి పనులకు కోసం మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది.చెరువు రోడ్డు పక్కన గోడ నిర్మాణం చేపట్టడం కోసం ఇతర పనులు నిర్వహణకు ఈ నిధులను ఖర్చు చేయనున్నట్లు



తెలుస్తోంది.డబల్ రోడ్డుతో పాటు చెరువు అభివృద్ధికి గోడ నిర్మాణం కొరకు మూడు కోట్లు నిధులు మంజూరు చేసిన భట్టి విక్రమార్కకి ఆల్లపాడు గ్రామ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- **వివేక ఎఫ్పిఓ సేవలు అభినందనీయం...**
- **గుమ్మడి సోమయ్య**



**మంగపేట ఏప్రిల్ 10డీడీ 9 వార్త**

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి సోమయ్య అన్నారు శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క నాయకత్వంలో రైతులకు వ్యవసాయ రంగానికి అనేక రకాల పథకాలను వేలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి అమలు చేస్తున్నామని తెలిపారు వ్యవసాయ పంటలకు కనీస గిట్టుబాటు ధర సన్నధాన్యానికి రూ ఐదు వందల రూపాయల బోనస్ తమ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు స్థానికంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం స్థానిక రైతాంగానికి మేలైన వరి విత్తనాలు పిచికారి యంత్రాలు శిల్పాలిన్ కవర్లను సబ్సిడీపై పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తమ సంఘానికి ప్యాడి ప్రోక్యూర్ మెంట్ సెంటర్ మంజూరు చేసినందుకు గౌరవ మంత్రి సీతక్క గారికి తమ గ్రామ రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**గుమ్మడి సోమయ్యకు ఘన సన్మానం...**

పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్గా ఇటీవల నియమితులైన గుమ్మడి సోమయ్యను అకినేపల్లి మల్లారం స్థానిక కాంగ్రెస్ నాయకులు గజమాలతో శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా పౌరసరపాల అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ఎంపీడీవో బద్రు నాయక్ ఎస్సై టీవీ ఆర్ సూరి ఏటూరు నాగారం సిఐ సత్యనారాయణ మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైళా జయరామిరెడ్డి జిల్లా లారీ ఓనర్స్ ప్రెసిడెంట్ రాంబాబు వ్యవసాయ అధికారి చేరాలు ఏ ఈ ఓ భావన జిపిఓ కృష్ణవేణి ఐకెపి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జిల్లాలో పూలే కమిటీ ఏర్పాటు చేయాలి బిసి జేఏసీ డిమాండ్

**జనగామ ఏప్రిల్ 10(డిడి 9వార్త )**
**బ్యూరో**

జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారికంగా కమిటీ ఏర్పాటు చేయాలని బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి నరసింహ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు మంగళంపల్లి రాజునేత మాట్లాడుతూ, పూలే ఆశయాలను సమాజానికి చేరవేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి కమిటీ అవసరమని తెలిపారు. వినతిపై స్పందించిన అధికారి, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొత్త పల్లి అభినాష్ నంద,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీలో రాజు కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**మణుగూరు.ఏప్రిల్ 10**
**(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉపయోగకరమైన శిక్షణ అందించే ఉద్దేశంతో రాజు కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. 2009 సంవత్సరం నుంచి కొనసాగుతున్న ఈ సంస్థ స్థాపకుడు ఓబులాపురం రాజు మరణం పట్ల స్థానికులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన లేకపోయినా, సంస్థ సేవలను నిలబెట్టేందుకు ఆయన మేనల్లుడు, ప్రస్తుత ప్రొప్రైటర్ అనుభవశీలి తేజ బాధ్యతలు చేపట్టి సమ్మర్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా మణుగూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మాట్లాడుతూ.. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఈ సమ్మర్ క్యాంప్‌లో చేరాలని సూచించారు.

రాజు కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అనేకమంది విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు,నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ ముందుకు సాగుతోంది.

ఈ సమ్మర్ క్యాంప్‌లో గ్రూప్స్
డీసీఏ (DCA)
పీజీడీసీఏ (PGDCA)
ట్యాలీ
C లాంగ్వేజ్
జావా
ఫోటోషాప్
తెలుగు మరియు ఇంగ్లీష్ టైపింగ్
వంటి కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నారు.

విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఈ శిక్షణ కార్యక్రమంలో చేర్పించాలని కర్నే రవి సూచించారు.



# టైలర్ పాప చారి సేవలు-మరవ లేనివి,,,,,!!

- **ఆ కుటుంబాన్ని పరామర్శించి న సర్పంచు దిడ్డి మోహన్ రావు ఆద్వర్యంలో,,,**
- **ఉప సర్పంచు,,, మాజి ఎంపిటిసి రాజమౌళి పరమార్స,,**
- **టి ఆర్ ఎస్ నాయకులు నివాళులు అర్పంచె,,**
- **నగదు,, బియ్యం సాయం అందిచెను,,**
- **కాటాపూర్ గ్రామస్తుడు టైలర్ పాప చారి అనారోగ్యంతొ మృతి**
- **పాత బస్టాండు బతుకమ్మమహిళలు ఆర్థిక సాయం,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త ఏప్రిల్ 10**

మండలంలోని కాటాపురం గ్రామస్తుడుటైలర్ పాపాచారి కొద్దిరేజుల కిందట అనారోగ్యముతొ మృతిచెందెను,సర్పం చుదిడ్డిమొహన్ రావు అద్వర్యంలొ టిఆర్ ఎస్ నాయకు లు కార్యకర్తలు,,ఉపహర్పంచు పాలకుర్తిబాబు,,మాజి ఎంపిటిసి ముంద్రాతీ రాజమౌ ళి సందర్సించారు కుటుంబ సబ్యులను పరమార్సించి సాను బూతిని తెలిపారు ,నగదు ,బియ్యం సాయం అందజేశారు, సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఇలాంటి క్లిష్ట సమయంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

సర్పంచుదిడ్డిమోహ న్ రావు బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం సంచి మరియు ముంద్రాతి రాజమౌళి గారు రూ. 2000 నగదు సహాయాన్ని అందజేశారు. ద్వారా సర్పంచు తమ సామాజిక బాధ్యతను మరొకసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు,ex mptc ముంద్రాతి రాజమౌళి, వార్డ్ మెంబర్ పల్నాటి రాంబాబు,సయ్యద్ హుస్సేన్, పల్లెర్ల మహేంద్ర చారి, గండు బిక్షపతి,చారి, యూత్ నాయకులు తడక హరీష్, యాకూబ్,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్లొన్నారు.

**పాతబస్టాండు బతుకమ్మ మహిళలు ఆర్థిక సాయం,,!!**

కాటాపురంకు చెందిన టైలర్ పాపాచారి అనారోగ్యంతొకొద్ది రోజులకిందట మృతిచెందెను ఆయనమృతి గ్రామానికి తీరని లోటని మహిళలు అన్నారు, పాతబస్టాండుకు చెందిన బతుకమ్మ మహిళలు ఆర్థికసాయం చేశారు మృతుని బార్యకు అందచేశారు టైలర్ పాపచారి మృతికాటాపురం కె కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు బట్టలు,,బర్కాలు కుట్టిసేవలను అందించేది ఈకార్యక్రమంలొ మహిళలు పాల్గొన్నారు,

# ఖనిలో పర్యటించిన టిడిపి అబ్జర్వర్..



- **టిడిపి బలోపేతానికి నారా లోకేష్ బాబు చర్యలు..**

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 11:**

రామగుండం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశానుసారం రామగుండం నియోజకవర్గంలో శుక్రవారం టిడిపి అబ్జర్వర్ సిహెచ్ ప్రవీణ్ పర్యటించారు. గోదావరిఖని టిడిపి కార్యాలయంలో సీనియర్ నాయకులు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పార్టీ మాజీ కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ముందుకు తీసుకుపోయే విధంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాలకు అబ్జర్వర్లను నియమించడం జరిగిందని అబ్జర్వర్ ప్రవీణ్ తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి నాయకుల సమన్వయం బలోపేతానికి తీసుకోవాల్సిన వివరాలను పరిశీలించారు. రాష్ట్ర నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రతి ఒక్కరు పునరంగితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు రామగుండం నియోజకవర్గం కార్పొరేషన్ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, పాత నర్సింగరావు కాంటాక్ట్ కార్మిక అధ్యక్షుడు, బేక్కం వీరేందర్ టీఎన్ఎస్,మాజీ రాష్ట్ర కార్యదర్శి, నరెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా కార్యదర్శి మాజీ, మాటేటి లక్ష్మి రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షురాలు, రామగిరి రాజేశ్వరి ఎస్సీ సెల్ కార్పొరేషన్ కార్యదర్శి, సుందిళ్ల స్వామి కార్పొరేషన్ ఎస్ఎస్ఎల్ మాజీ కార్యదర్శి, మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీని అభివద్ధిలో అగ్రగామి గానిలుపుతా,,,!!

- **గంగారంలో ప్రజలు సీతక్కపై పూలవర్షం,,,**
- **అన్నారం చెరువుకు వెల్లె రోడ్డు ప్రారంభించె,,,**
- **కాకతీయుల కాలం నుంచి రోడ్డు లేక ఇక్కట్లు,,**
- **సర్పంచు రజిత -రాంబాబు కృషి ,, సీతక్క ప్రోత్సాహం,,,**
- **అంకంపెల్లిలోఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి చెక్కులిచ్చె,,**
- **రూ81 లక్షలతో రోడ్డు,4,,55 కొట్లతో ఇండ్లనిర్మాణం,,,**
- **శిశు సంక్షేమం, పంచాయితీ**
- **రాజ్ శాఖల మంత్రి సీతక్క,,,**

**ఏటూరునాగకరం క్రైం డిడి9 వార్త ఏప్రిల్ 10**

ములుగుజిల్లాలోనితాడ్వాయి మండలం ఏజెన్సీని అభివృద్ధి లో అగ్రగామిగా చేస్తనని మంత్రి సీతక్క అన్నారు అభివృద్ధి పనులను ప్రారంభించుటకు వచ్చిన సీతక్క పి ఆర్ ద్వారా చేపట్టగ రూ 16లతొ నిర్మిస్తున్న చెరువుకు వెల్లెరోడ్డును ప్రారంభోత్సవం చేశారు,,కాకతీయుల కాలంనుంచి రోడ్డు లేక చాలాగ్రామాల ప్రజలు పొలాలకు వేల్లెకూలీలు ఇక్కట్లుపడుతున్నారని తెలిపారు బతుకమ్మపండుగ సమయం లొకూడ ఇబ్బందినె అన్నారు ఇప్పుడు సౌకర్యంగా ఉందని తెలిపారు,,గంగారంలొ సీతక్క పై వర్షంకురిసిన విధంగా పూలుజల్లారు,,గంగారం ,అన్నారంలొ ఇంకా ఏమైన సమస్యలు ఉన్నట్లయితె తెలపమని మంత్రి సూచించారు,,,చెరువు కు వెల్లె రోడ్డులేక చాలాదపాలగ తాను ఇటునుంచి వెల్లెసమయంలొ చూసెదన్నారు దాని సమయం కోసంవచ్చిందని తెలిపారు గంగారంసర్పంచు రజితరాంబాబు ప్రత్యేక శ్రద్ధ వల్లనె అన్నారు,,ఇదొకటి డబల్ బెడ్ రూంఇండ్లకు వెల్లెరోడ్డు కూడ నిర్మించడం అదృష్టమని మంత్రితెలిపారు,,,

**అంకంపెల్లిలొ ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించె,,!!**

అంకంపెల్లి,,కౌశెట్టివాయిల్లొ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సీతక్క ప్రారంభించారు,ఈసం దర్భంగా మాట్లాడుతునిరుపే దలైన గిరిజనులుకు చాలాకా కలంగా ఇండ్లులేవని తనదృష్టికి తెచ్చారని తెలిపారు, వెంటనె ప్రభుత్వం ఇక్కడ,పక్కనె గల కౌశెట్టివాయిలొకలిపి ఇం దిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు,,పేదింటి కళ సాకారమైందని తెలిపారు, వర్షానికి తడుస్తు,,ఎండకు ఎండుతు ఇక్కడివాల్లు 45ఏండ్లు గా కష్టాలను పడ్డారన్నారు, ఆదర్స గ్రామంగా నిలిచింద న్నారు,, అనంతరం సి ఎం

రిలీజ్ చెక్కులను పంపిణి చేశారు,,

*హజరైన కాంగ్రేసునాయకులు కార్యకర్తలు,,అధికారులు,

సీతక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టి మండలకమిటి ప్రసిడెంట్ బొల్లుదేవెందర్ జిల్లాలోని యర్ నాయకులు లచ్చుపటేల్ జాలపు అనంతరెడ్డి, ఇర్ప సునీల్ దొర ముజాఫర్ ,పల్నా టిసత్యం,,పులిరవి,శనిగరపు చిరంజివి,మంకిడిన ర్సింహ స్వామి,,ఖలీల్ ,,తల్లడి లక్ష్మయ్య,,తాటిమల్లయ్య,,బాలయ్య,,బెజ్జూరిశ్రీను,అనంతరం అంకంపెల్లి గ్రామస్తుడు మంకిడి రఘు దంపతులుసీతక్కకు ఆడబిడ్డలు చీరె,సారెలు పెట్టి దీవెనెలు పొందారు,,











# గొంతేండుతోంది

- **సీతక్క ఇలాఖాలో గిరిజనులకు తాగునీటి కష్టాలు**
- **బిందెడు నీటి కోసం కిలోమీటర్ల కాలినడక**
- **మే నెల రాకముందే ముంచుకొస్తున్న ముప్పు**
- **మూడు రోజులకే నీరు ఆపేసిన వాటర్ ట్యాంక్ లు**
- **ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు**
- **తక్షణ చర్యలు తీసుకోకుంటే ఆందోళనకు సిద్ధం**
- **అంటున్న శాంతినగర్ ప్రజలు**





**మంగపేట, ఏప్రిల్ 10 (డిడి9 వార్త)**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని శాంతినగర్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంది. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం మూడు రోజులపాటు మాత్రమే నీటి సరఫరా చేయడం, అనంతరం పూర్తిగా నిలిపివేయడం గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది.

గ్రామంలో ఇప్పటికే నీటి కొరత నెలకొని ఉండగా, ఈ చర్యతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.రోజువారీ అవసరాలకు సరిపడా నీరు లేక ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారు.

మొదట మూడు రోజుల పాటు వాటర్ ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేసి, తర్వాత ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిలిపివేశారు. దీంతో తాగునీటి కోసం తిరిగి కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళలు ఉదయం వేళల నుంచే బిందెలతో నీటి కోసం బయలుదేరి, గంటల తరబడి కష్టపడుతున్నారు. చిన్న పిల్లలు కూడా తమ చదువులను పక్కనపెట్టి నీటి కోసం తల్లిదండ్రులకు తోడ్పడుతున్నారు. వృద్ధులు అయితే ఈ పరిస్థితుల్లో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గ్రామంలో బోర్లు ఎండిపోవడం, చెరువులు లేకపోవడం వల్ల నీటి వనరులు పూర్తిగా అడుగంటి పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న మాకు నిరాశ మాత్రమే ఎదురవుతోందని శాంతి నగర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో నిరాశ తో వెనుతిరిగిన ప్రజలు అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "మా సమస్యను పట్టించుకునే నడుదే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నీటి కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. "మూడు రోజులకే నీరు ఆపేస్తే మేమెక్కడికి వెళ్లాలి? మా పిల్లలు, మా కుటుంబాలు ఎలా బతుకుతాయి?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని విమర్శిస్తున్నారు. గ్రామంలో రోజురోజుకు నీటి సమస్య తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. త్వరలోనే సమస్య పరిష్కారం కానట్లయితే పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టేందుకు సిద్ధమని శాంతినగర్ ప్రజలు తెలిపారు జిల్లా అధికారులను గట్టిగా హెచ్చరిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సి పరిస్థితి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, నిరంతర నీటి సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు. వాటర్ ట్యాంక్ ద్వారా రోజువారీగా నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొత్త బోర్లు తవ్వించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

# రఘునాథపల్లి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీందయాల్

- **ఉపాధ్యాయ ప్రశిక్షణ**

**జనగామ ఏప్రిల్ 10.(డిడి 9 వార్త ) బ్యూరో**

మహాభియాన్-2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర స్థాయి నాయుకులు స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ బీజేపీ కాంటెస్టెడ్ mla పెరమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పల వేణు కుమార్ నీలారపు వేణుకుమార్ దొరగోళ్ళ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోషణ పక్వాడ..

- అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్ ల పంపిణీ..
- మంత్రి సీతక్కతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**మణుగూరు.ఏప్రిల్ 10 (డి డి 9వార్త)**

99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం అంగన్‌వాడీ టీచర్ల కు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. డిజిటల్ సేవలను మెరుగుపరచడం, సమాచారాన్ని వేగంగా అందించడానికి ఈ సెల్‌ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని, అలాగే "కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న పోషణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు నిజమైన లాభం అందిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా ఈ పోషణ పక్వాడను ప్రజల ఉద్యమంగా మార్చుదాం" అని పిలుపునిచ్చారు. పిల్లల పోషణ, ఆరోగ్య సేవల అమలులో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్కతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కూడా పాల్గొన్నారు.

పోషణ పక్వాడను ప్రజల ఆరోగ్య ఉద్యమంగా తీసుకుని ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో పనిచేస్తోంది. దేశ వ్యాప్తంగా పోషణ అభియాన్ ద్వారా 2026 ఏప్రిల్ 9 నుంచి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, తల్లి-శిశు ఆరోగ్యం, పిల్లల మెదడు అభివృద్ధి, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోంది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "ప్రతి గ్రామంలో ప్రతి తల్లి, ప్రతి బిడ్డ ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ బాధ్యత. పోషకాహారం ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసి, రక్తహీనత, పోషకాహార లోపం పూర్తిగా తగ్గించే దిశగా పనిచేస్తున్నాం" అని తెలిపారు.

ఆరోగ్యమైన తల్లి - బలమైన బిడ్డ - అభివృద్ధి చెందిన తెలంగాణ అనే లక్ష్యంతో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధిలో తాడ్వాయిని అగ్రగామిగా చేస్తాం: మంత్రి సీతక్క

- మంత్రిని సన్మానించిన ఎంపీడీఓ, సెక్రటరీలు
- మండలపరిషత్ భవనం లీకేజీలపై మహిళల వినతి
- వర్షం వస్తే కార్యాలయంలో ఇబ్బందులు – అధికారుల ఆవేదన

**ఏటూరునాగారం, ఏప్రిల్ 10 (డీడీ9 వార్త):**

తాడ్వాయి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రజలు, అధికారులు మంత్రి సీతక్కను కోరారు. మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా ఈ అభ్యర్థనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్కను ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, పంచాయితీ సెక్రటరీలు రవికుమార్, రవీందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. పంచాయితీ కార్యదర్శులు రోజా, స్రవంతి, సృజన తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండలంలోని కన్నెపెల్లి, గోనెపెల్లి, వెంగళాపురం, నర్సింహాపురం గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను మంత్రికి వివరించారు. తాడ్వాయి మండలం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, రోడ్లు, తాగునీరు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

ముఖ్యంగా మేడారం వైపు గ్రామాల్లో మౌలిక వసతుల కొరత ఉందని, ఉపాధి లేక యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఇదే సందర్భంలో మండలపరిషత్ కార్యాలయ భవనం దుస్థితిని మహిళలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వర్షం పడితే భవనం పైకప్పు లీక్ అవుతూ లోపల నీరు చేరి అధికారులు, సిబ్బంది పనిచేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి భవనం మరమ్మత్తులకు తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# శ్రీ రామ సీడ్స్ ఆధ్వర్యంలో రైతు ప్రదర్శన క్షేత్రం

**ఏప్రిల్ 10 గుండాల (డి డి 9 వార్త).**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం ఎలాగలగడ్డ గ్రామంలో శుక్రవారం నాడు ప్రముఖ విత్తన సంస్థ శ్రీ రామ సీడ్స్ ఆధ్వర్యంలో హైబ్రిడ్ మొక్కజొన్న పూజ 14 మెగా ఫీల్డ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రైతులు, సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ సీడ్స్ ప్రతినిధి పల్లెర్ల రవి వర్మ మాట్లాడుతూ, "శ్రీ రామ సీడ్స్ సంస్థ రూపొందించిన పూజ 14 విత్తనం అధిక దిగుబడి, రోగనిరోధక శక్తి, అన్ని రకాల నేలలకు అనుకూలత కలిగిన ఉత్తమ రకం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం" అని తెలిపారు. ఈ విత్తనం ద్వారా రైతులు సగటున ఎకరాకు ఎక్కువ పంట దిగుబడిని సాధించి, మంచి లాభాలు పొందవచ్చని చెప్పారు. అదే విధంగా శ్రీ రామ సీడ్స్ దేశవ్యాప్తంగా రైతు ప్రయోజనాలకే ప్రధాన ప్రాధాన్యత ఇస్తోంది. పూజ 14 రకం మొక్కజొన్న విత్తనం వర్షాభావ పరిస్థితులలో కూడా నిలకడగా పెరుగుతుంది. గింజ గుణనిలువ, పిండిపదార్థం శాతం, మరియు నాణ్యత పరంగా ఈ రకం అగ్రగామి" అని వివరించారు.




తదుపరి స్థానిక రైతులు ప్రాక్టికల్ ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్లో పాల్గొని, పూజా 14 విత్తనాన్ని ఇతర రకాలతో పోల్చి చూసారు. రైతులు మాట్లాడుతూ, ఈ రకం పంటలో కొమ్మ బలంగా ఉండడం, పీడకుల ప్రభావం తక్కువగా ఉండడం, మరియు గింజలు గట్టి, పసుపు రంగులో మెరిసేలా ఉండడం తమను ఆకట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మానాల ప్రణీత్ గుండెబోయిన లక్ష్మీనారాయణ మరియు శ్రీరామ సీడ్స్ ప్రతినిధులు నవీన్ రామకృష్ణ మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పాడి పరిశ్రమకు కొత్త ఊపు దేవరుప్పులలో విజయ డెయిరీ భవనం ప్రారంభం

**పాలకుర్తి ఏప్రిల్ 10 (డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గ దేవరుప్పుల మండల కేంద్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కీలక అడుగుగా విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార భవనాన్ని స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమైక్య లిమిటెడ్ (TSDDCF) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ




గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతోందని పేర్కొన్నారు ప్రభుత్వం పాడి రైతులకు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ సహకార భవనం ద్వారా పాల సేకరణ, నిల్వ, పంపిణీ వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి వచ్చి రైతులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా డెయిరీ ద్వారా మంచి ధరలు పొందే అవకాశం కలుగుతుందని, మహిళా సంఘాలు కూడా పాడి పరిశ్రమలో భాగస్వామ్యం కావడం ద్వారా ఆర్థికంగా బలపడతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.

చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణలో పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు విజయ డెయిరీ ద్వారా రైతులకు పారదర్శక సేవలు అందిస్తూ, నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సహకార భవనం పాడి రైతుల అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని, మరింత మంది రైతులను ఈ రంగంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డెయిరీ సంఘ సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భవనం ప్రారంభంతో దేవరుప్పుల మండలంలో పాడి పరిశ్రమకు కొత్త ఊపు వచ్చి, రైతుల జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు